# నల్లపరివారం



రావినూతల సువర్ణాకన్నన్

అమావాస్య చీకటి. సమయం అర్ధరాత్రి పన్నెండు గంటలు కావస్తోంది. ఊరంతా నిద్రావస్థలో ఉంది. కీచురాళ్ల ధ్వనులు చెవులకు చిల్లులు పడేలా ఉన్నాయా నిశ్శబ్ద వీధిలో.

అలాంటి సమయంలో ఓ వ్యక్తి ఓ ఇంటి తలుపులు తీసుకుని వీధిలోకొచ్చాడు. అతని చేతిలో టార్చ్‌లైట్ ఉన్నా, వెయ్యకుండా వడివడిగా నడుస్తున్నాడు మెయిన్ రోడ్డులో. అతను రోడ్డు మీంచి జొన్నచేని గట్టువైపు తిరిగి టార్చ్ ఆన్ చేశాడు.

అతన్ని చూసి రచ్చబండమీద కునుకుతీస్తున్న రెండు ఊరకుక్కలు భయ్యిమన్నాయి. వాటి అరుపు విన్న మరికొన్ని కుక్కలు కోరస్‌గా రాగం అందుకుని అతని వెంటపడ్డాయి. వాటిని అదిలించి ముందుకు సాగాడతను. కొంతదూరం అనుసరించి మళ్లీ వెనక్కి తిరిగి ముడుచుకుపడుకున్నాయి కుక్కలు.

ప్రెసిడెంటుగారి జొన్నచేను గట్టుమీద ఎండుగడ్డి పరుచుకుని పడుకున్న ప్రెసిడెంటుగారి పాలేరు. సారంగ అడుగుల చప్పుడుకి మేలుకుని

"ఎవరు!" అన్నాడు గట్టిగా.

"నేను" అన్నాడా వ్యక్తి.

"నేనంటే!" లేచి నిల్చుని పక్కనే ఉన్న లాంతరు వత్తి హెచ్చించి, లాంతరు ఎత్తి ఆ వ్యక్తిని చూసి, అతను రామ్మూర్తిగారి తమ్ముడైన శర్మగా గుర్తించాడు సారంగ.

"ఏటిబాబూ! ఇయాలప్పుడు.... ఎక్కడికెల్తున్నారు?" అన్నాడు దగ్గరగావచ్చి.

"పట్నం వెల్తున్నాను సారంగా" అన్నాడతను.

"ఈ అర్ధరేత్రా! ఆ కలావతి దగ్గరకేనా!" అన్నాడు సారంగ. శర్మ మాట్లాల్లేదు.

"ఏటో బాబూ! మీరు సేసేపన్లేవీ బాలేవు. మీ గురంచి మీ అన్నగోరెంత బాదపడుతున్నారో తెలుసా! పెద్దింటో పుట్టారు. మంచి, చెడు చెప్పాల్సిన మీరే ఇలా అడ్డదారంట నడిస్తే ఇంక మాలాంటోల్లేం సెయ్యాలి. అసలు మీ వంశం ఎలాంటిది బాబు. నువ్వు! నువ్వులాంటి వంశంలో పుట్టి..... ప్చ్! నాకేంబానేదు. మీ అన్నగోరెలాంటోరు. దరమరాజు. మీ నానగోరు.... శిరామసెంద్రుడు. ఇంక మీ తాతగారు....

"ప్చ్! ఇవి ఎప్పుడూ ఉన్న సాకులేగా సారంగా! మా వాళ్ల గురించి ఇప్పటికి వంద సార్లు చెప్పావ్.– కానీ లాభంలేదు. వాళ్ల కడుపున నేను చెడపుట్టాననుకో" నవ్వుతూ అన్నాడు శర్మ.

'ఛీ! ఛీ! అదికాదు బాబూ. నా బాధ.'

'నీ బాధ నాకు తెలుసుకాని నా బాధే నీకు తెలియదు' వస్తాను. ఈసారి తీరుబడిగా మాట్లాడుకుందాం. ఇప్పటికి నన్నొదిలెయ్.

"సరే. ఎల్లండి బాబూ" భారంగా నిట్టూరుస్తూ అన్నాడు సారంగ.

శర్మ ముందుకు సాగాడు.

"బాబూ" వెనకనించి పిల్చాడు సారంగ. క్షణం ఆగాడు శర్మ.

"దారి జాగ్రత్త! నల్లతాసులు రెండు తిరు

గుతున్నాయి. కూని పూని నడవండి" అన్నాడు పారంగ.

"ఇంత చీకట్లో కటిక నేల మీద నువ్వు నడుకున్నా ఏం చెయ్యని పాములు నన్నేం చేస్తాయి పారంగా!" అంటూ పెద్దగా నవ్వి నడక సాగించారు శర్మ.

రెండు నిమిషాలు అలాగే చూస్తూ నిలబని అతను కనుమరుగవగానే మళ్లీ గడ్డిమీద కూల బడి నిదరాకే వదాలు మొదలుపెట్టాడు సారంగ.

రామ్మూర్తి, శర్మ అన్నదమ్ములు. సత్సం ప్రదాయంలోంచివచ్చిన వారు. ఒక్క విషయంలో తప్పితే అన్నింట్లోనూ ఏకాభిప్రాయం కలవారే.

రామ్మూర్తిని శ్రీరామచంద్రుడుగా చెప్పుకుంటే తారకమంత్ర జపం. కాని శర్మ మాత్రం లక్ష్మణు కాదు! అతనంటే గిట్టని వాళ్లు 'రావణాసురుడు' అని కూడా అంటారు.

కారణం శర్మ చిన్న తనం నించి పవ్వలవిడిగా తిరిగేవాడు. ముప్పయ్యేళ్లు దాటినా పెళ్లి జోలికి పోలేదు. పెళ్లి చేసుకుంటే తన స్వేచ్ఛకి ఆటంకమని అతని అభిప్రాయం.

అతనికి అక్కడికి మూడు కిలోమీటర్లున్న ఓ చిన్న పట్నంలో కళావతి అనే వేశ్యతో సంబంధం ఉంది. ఆమెకోసం రాత్రనక పగలనక వెళ్తూనే ఉంటాడు.

అన్నగారు ఎన్నో విధాల చెప్పి చెప్పి ఫలితంలేక వదిలేశారు. ఇదంతా ఊళ్లో అందరికీ తెలుసు. అంతేకాదు- పట్నంలో చాలా మంది అమ్మాయిలతో అక్రమ సంబంధం ఉందని చెప్పుకుంటూంటారు. శర్మ యువకుడు. అందగాడు. కాస్తో కూస్తో కలిగిన వాడి కిందే లెక్క. అలాంటి వాడు కోరితే డబ్బుకి అమ్ముడు పోయే ఆడవాళ్లకేం తక్కువ?

అతను అతిగా మాట్లాడ్డు. అతనికి ఆత్మాభిమానం నరనరాల్లోనూ జీర్ణించుకు పోయింది. ఏ చిన్న అవమానాన్నయినా భరించలేడు. అందుకే ఒకళ్లజోలికి పోడు.

పారంగ దగ్గర అతనికి చనువుంది. పారంగక్కూడా ఎందుకో అతనంటే అభిమానం. ఆ అభిమానంతోనే అప్పుడప్పుడూ నీతులు చెప్తూంటాడు. శర్మ నవ్వేస్తూంటాడు. అలాగే ఆరోజా మన్నాతంగా మందలించాడు. శర్మ నవ్వేసి వెళ్లిపోయాడు.

శర్మ వారానికి నాలుగు రోజులు పట్నంలోనే ఉంటాడు. ముఖ్యంగా ఆదివారం రాత్రి తప్పనిసరిగా వెళ్తాడు. ఒక వేళ పల్లెలో ఉంటే ఆ రోజు ఆదివారం. కాస్త పొద్దుపోయాక బయల్దేరాడు.

అదే రోజు పట్నంలో సినిమాచూసి తన మోటార్ సైకిల్ మీద వస్తున్నాడు ఆ ఊరి ప్రెసిడెంటు.

అతను ఊరు దరిదాపుకి వచ్చేస్తుండగా దారికి పక్కగా ఉన్న ఓ పెద్ద పొద వెనక నించి పెద్దగా అరుపులు, ఏడుపులు వినిపించి తక్కున ఆగిపోయాడు.

పొదవెనకనించి ఓ స్త్రీగొంతు హృదయ విదారకంగా ఏడుస్తోంది.

"ఛ! ఏమిటిది! అలా ఏడవకు ఊరుకోమంటే" కంగారుగా అంటోంది ఓ మగగొంతు.

"ఏడవకేం సెయ్యను. నా జీవితాన్ని నాశనం చేశావ్!.... నీకు నేనేం అపకారం చేశాను?" ఏడుస్తూ నిలదీస్తోందా యువతి గొంతు.

"ఛీ! ఒదులు" కంపరంగా అన్నాడతను.

'ఒదల్ను. నా జీవితాన్ని కాలరాచిన నిన్ను చంపేస్తాను" కాళిలా అరించిందా స్త్రీ.

క్షణం దిమ్మెరబోయిన ప్రెసిడెంట్ గభాల్న పొదకేసి పరిగెత్తాడు.

అతని చేతిలోని టార్చ్ వెలుగు పొదవెనక ఉన్న వ్యక్తుల మీద పడింది.


అంతే! బిగుసుకుపోయారు. తమ మీద వెలుగు పడ్డంతో పొదలోని వ్యక్తులూ త్రుళ్లిపడి తిరిగి చూశారు.


ఆ స్త్రీ గూడెంలో ఉండే రంగడి భార్య మంగిగానూ, పురుషుడు శర్మగానూ గుర్తించాడు ప్రెసిడెంటు.

మంగి జుట్టంతా రేగివుంది. చీర కుప్పగా అంతదూరాన పడుంది. జాకెట్ చాలా చోట్ల చిరిగిపోయి ఉంది. చెంపల్నిండా గాయాలు బొట్టు చెరిగిపోయింది. చేతుల్నిండా ఉండే గాజులు ముక్కలు ముక్కలుగా అక్కడంతా పడున్నాయి.

శర్మకి షర్ట్ బటన్స్ ఊడిపోయాయి. తల చెదిరింది. మొహంనిండా చమటలు పట్టాయి. కంగారుతో నిలువెల్లా ఒణికిపోతున్నాడు.

ప్రెసిడెంటును చూసిన మంగికి మరింత దుఃఖం వచ్చింది. అంతవరకు అతని చొక్కా



పట్టి లాగుతున్న ఆమె గభాల్న చొక్కానొది
మరింత ముడుచుకుపోయి ఏడవసాగింది.

జరిగిందేవిటో ఊహించాడు ప్రెసిడెంట
అతని కళ్లు చింతనిప్పులా అయిపోయా
పక్కగా పడున్న చీర ఆమె మీదికి విసి
శర్మ జబ్బ పట్టుకుని ఇవతలికి లాక్కొచ్చా

"ఆమెనేం చేశావ్!" ఊహించినా కఠినం అడిగాడు. శర్మనోట మాటరానట్టు అల నిల్చుండి పోయాడు.

మంగి చీర కట్టుకుని పైటబుజాల నిండు కప్పుకుని దయనీయంగా ఏడుస్తూ ప్రెసిడెం దగ్గరికొచ్చింది.

ఆమెనీ అడిగాడు ప్రెసిడెంటు. ఆమె మా డకుండా అతని కాళ్లమీద వాలి వెక్కి వె ఏడవసాగింది.

"మంగీ! లే! లేచి చెప్పు! అతను నిన "

"నా మానాన్ని మంటకలిపేశాడు బా: " అంటూ బావురుమంది మంగి అతని ప ట పూర్తికాకుండానే. ప్రెసిడెంటు కళ్లు మరి త ఎర్రబడ్డాయి.

"ఏం శర్మా!" నువ్వేమంటావ్!" అనా ు గర్జించినట్టు.

"నాకేం తెలియదు ప్రెసిడెంటుగారూ. ను పట్నం వెళ్తుంటే –" శర్మ నోటమాటరా ం లేదు.

"సరే. పదండి" గంభీరంగా అన ు ప్రెసిడెంటు.

"నేను – పట్నం వెళ్లాలి" లోగొంతుతో న్నా డు శర్మ.

"వెళ్దువుగాని. పట్నమేం కర్మ! అత్తారిం కే వెళ్దువుగాని పద!" అన్నాడు ప్రెసిడెంటు.

శర్మ మొహం పాలిపోయింది. తప్పని స గా ఊరికేసి. నడిచాడు.

ప్రెసిడెంటు నోట్నించి విన్న సంఘట కి బిగుసుకుపోయాడు రామ్మూర్తి. కోపం పట్ట క చెట్టంత తమ్ముడ్ని గొడ్డుని బాదినట్టు బా ాడు. శర్మ ఏదో చెప్పబోయినా వినిపించుకో ు తర్వాత శర్మని క్షమించమని వేడుకున్నా డు. అయితే ప్రెసిడెంటు అంగీకరించలేదు.

"ఇవాళ మంగికైంది. రేపు నా డ్డక వచ్చు. ఇలాంటి వాళ్లు సమాజంలో తిరక్కూ దు. రేపొద్దున రచ్చబండ దగ్గర విచారణకి, రేపు సాయంత్రం పోలీసులతో స్టేషన్‌కి సిద్ధంగా ఉండమనండి" అంటూ వెళ్లిపోయాడు.

కృంగిపోయాడు రామ్మూర్తి. "ఇన్నా ళ్లూ పట్నంలోని వేశ్యలని ఉద్దరిస్తున్నావని అనుకు న్నానేగాని ఇలా ఉచ్చం నీచం లేకుండా వివాహిత స్త్రీమీద... ఛ!" అంటూ అసహ్యం చుకున్నాడు.

"నిజంగానే ఆమెని నేనేం చెయ్యలేదు" విసుగ్గా అన్నాడు శర్మ.

ప్రెసిడెంటుగారు కళ్లారా చూశారు. ఓ స్త్రీ ణి తన నోటితో, జరిగిన దారుణం చెప్పింది. ఇంకా బుకాయిస్తే నమ్మడానికి నేనేం పిచ్చిపె ధవనికాను" అంటూ అరిచాడు.

ప్రెసిడెంటు మాటమీద రచ్చబండ దగ్గరి కి ఊరు ఊరంతా చేరుకుంది.

ఓ పక్కగా గూడెం జనం అంతా కూర్చు న్నారు. మరో వైపు ఊరివాళ్లు కూర్చున్నారు. రచ్చబండమీద ప్రెసిడెంటు లాంటి పెద్దలు నలుగురు, రామ్మూర్తి కూర్చున్నారు. ఓ పక్కగా మోకాళ్లలో తలదాచుకునీ కుళ్లి కుళ్లి ఏడుస్తూ కూర్చుంది మంగి. ఆమెకాస్త దూరంలో నెత్తిన చేతులు పెట్టుకుని కూర్చున్నాడు ఆమె భర్త రంగడు. శర్మ మరో వైపు తలదించుకుని నిల్చున్నాడు.

పంచాయితీ మొదలయింది.

"జరిగిందేమిటో ఇక్కడికొచ్చి చెప్పు" ప్రెసిడెంటు మంగిని ఉద్దేశించి అన్నాడు.

ఏడుస్తున్న ఆమెని అనునయించి కాస్త ముందుకి తీసుకొచ్చారు ఇద్దరు ముగ్గరు ఆడ వాళ్లు. మరోసారి అడిగాడు ప్రెసిడెంటు జరిగింది చెప్పమని. ఆమె కళ్లు తుడుచుకుని, తలదిం చుకుని ఇలా చెప్పింది.

"మాయక్క కొడుక్కి ఒంటోబాగోనేదని తెల్సి అర్ధంతరంగా పట్నం బయదెల్లాను. మనూల్లో మయాలుండవుగందా అని మా మావ వూల్లో లేకపోయినా ఒక్కదాన్నే బయదెల్లాను. దార్లో ఈ పొంతులుగోరు కనిపించారు. నేను పక్కకి తొలిగి నడుత్తుంటే దెగ్గిరికొచ్చి పల కరించారు. నాకు బయం వేసి పలక్కుండా గబగబా నడుస్తూముందెల్లిపోయాను. ఎనకనించి పిచ్చిమాటలూ, పిచ్చిపదాలూ మొదలెట్టాడు. ఆ తర్వాత నా సెయ్ పట్టుకున్నాడు. నేనిది లించుకుని పరిగెత్తాను. కానీ ఆయనొదల్లేదు. నా ఎంటపడి ఓ పొదసాటుకి లాక్కెల్లి నా... నా జీవితాన్ని నాసినం సేశాడు. ఈ అవమానం బరించలేను. నేను సచ్చిపోతాను" నిల్చున్నపా టున కూలబడి మళ్లీ ఏడవసాగింది మంగి.

జనంలో ఆవేశం కట్టలు తెంచుకుంది. ప్రెసిడెంటు అడ్డుపడకపోతే గూడెం వాళ్లంతా కలిసి అతని మీదపడి చంపేసేవారే.

ప్రెసిడెంటు శర్మనడిగాడు.


"నాకేం తెలియదు" అన్నాడతను మెల్లిగా.

"ఏం తెలియదు? ఆమె ఎవరో తెలియదా. లేక ఆమె చెప్పిన విషయాలు తెలియవా?" వ్యంగ్యంగా అన్నాడు ప్రెసిడెంటు.

"ఆమె తెలుసు. కానీ ఆమెన్నేనేం చెయ్య లేదు."

"మరి! ఆమే నిన్నేమైనా చేసిందా!" ఆ మాటకి అక్కడున్న జనమంతా నవ్వారు.

శర్మ తలవంగిపోయింది. మంగి ఏడుపు



ఉధృతం అయింది.

"చూడు శర్మా! అనవసరంగా కథలల్ల ఆమెని నువ్వు రేప్ చెయ్యడం నా కళ్ల చూశాను. అంతకు ముందే అటుకేసి వెళ్లా మా సారంగ సాక్ష్యముంది. ఇంకా ఎంద బుకాయిస్తావ్! నిజం చెప్పు."

"నిజంగానే నాకేం తెలియదు ప్రెసిడెం గారూ! ఎందుకో ఆమె అబద్ధం చెప్తోంది."

మంగి కళ్లు ఎఱ్ఱబడ్డాయి.

"ఎందుకయ్యా పంతులూ! పెద్దింట అన్ని అబద్దాలాడతావ్. నువ్వు నన్ను నాశనం సెయ్‌లేదూ! కాళిలా అరిచింది. దుఃఖా మింగుతూ. శర్మ మొహం మరింత వెలవె యింది. "అడదానివయ్యుండి ఇంత దారుణ అబద్ధం చెప్తావా" అన్నాడు తడారిపోతు గొంతుతో.

"పోనీ నిజం ఏవిటో నువ్వు చెప్పు. ఆ పొదచాటుకి ఎందుకు తీసికెళ్లావ్ !" వ పెద్ద నిలేశాడు.

నేను పట్నం వెళ్తుంటే ఆమె కనిపించి తలదించుకుని నాదార్న నేను పోతుంటే త అర్జంట్‌గా పట్నం వెళ్లాల్సొచ్చిందనీ, త తోడుగా కాస్త మెల్లగా నడవమనీ కోరి నేను సరే అన్నాను. ఇద్దరం మౌనంగానే కసాగించాం. కొంతదూరం వెళ్లాక, దూర ఏదో వెహికిల్ వస్తున్న చప్పుడయింది.

అంతే! చిత్రంగా దెయ్యం పూనినట్టు దఫుడి పక్కకి లాక్కెళ్లి" వాళ్ల కంటప మంచిదికాదు" అంది. నేను తేరుకునే లో ప్రెసిడెంటుగారి మోటర్ సైకిల్ అక్క వచ్చేసింది. అప్పుడామె ప్రవర్తించిన తీ నా మతేపోయింది" క్షణం ఆగాడు శర్మ.

"ఏం చేసింది! నిన్ను రేప్‌చేసిందా!" నవ్వారు జనం.

"కాదు అరుస్తూ" జుట్టంతా రేపుకు జాకట్ చించుకుంది. చీరవిప్పి అంతదూ వడేసింది. గాజులన్నీ పగలగొట్టుకుని పెంకులతో చెంగులమీదగాయాలు చేసుక ఆమెకి దెయ్యం పట్టిందనిపించి, నేను భయ ఇవతలికి రాబోతుంటే నా చొక్కా పట్టిలాగి జుట్టుపీకింది. ఇంతలో ప్రెసిడెంటుగారొచ్చా" శర్మగొంతు ఒణికింది.

"బావుంది కథ" నవ్వాడు ప్రెసిడెం

"ఎందుకు ప్రెసిడెంటుగారూ! జరిగిం

## మనసు

స్నుబ్రావ్‌ని అడిగాడు పక్కింటి ముకుందం.

"మీ ఆవిడ పుట్టింటికి వెళ్ళుపోతా ననేటప్పుడల్లా అలా బస్సువరకు తీసుకువెళ్ళి బస్సుకూడా ఎక్కించి వస్తుంటావేమిటి?"

"బస్సు దగ్గరకు వెళ్ళేలోగా మరలా మనసు ఎక్కడ మార్చేసుకుంటుందే మోనని"

- కె.వి.మధుసూదనరావు

టో మన డాక్టరమ్మ చెప్తుందిగా" అంటూ ఓ వ్యక్తికి ఏదో చెప్పి పంపాడో పెద్ద మనిషి.

పదినిముషాల్లో ఓ డాక్టర్ వచ్చిందక్కడికి. ఆమె ఆ ఊరిలో ఉండే లేడీడాక్టర్.

"డాక్టర్‌గారూ. మీరు మంగిని పరీక్షచేశారుగా. మీ ఉద్దేశం చెప్పండి" అన్నాడు ప్రెసిడెంటు.

"మంగిని దారుణంగా రేప్ చేశారు. అది కచ్చితంగా ఇతనే అని నా నమ్మకం. అదే రేపు గవర్నమెంట్ డాక్టర్ ఇచ్చే రిపోర్ట్ కూడా" అందామె నమ్మకంగా.

శర్మ ముఖం వెలవెలపోయింది. రామ్మూర్తి తలవంగిపోయింది. జనం నిప్పులు చిరుగుతున్నట్టు చూశారు. మంగి అవమానం భరించలేనట్టు మరింత పెద్దగా ఏడవసాగింది.

"సరే! పోలీసులొచ్చి జరగాల్సింది చూస్తారు" అంటూ లేచారు పెద్దలు.

"అన్నాయ్యా! నా మాట నువ్వయినా విను" అంటూ ఏదో చెప్పబోయిన తమ్ముడికేసి ఏహ్యంగా చూసి వెళ్లిపోయాడు రామ్మూర్తి. పాలిపోయిన మొహంతో అన్నగార్ననుసరించాడు శర్మ.

భారంగా తెల్లవారింది.

శర్మ ముప్పయ్యేళ్ల నిండు జీవితమూ తెల్లవారింది. శర్మ తనగదిలోని ఫేన్‌కి ఉరివేసుకుని చచ్చిపోయాడు. ఊరిజనమంతా రామ్మూర్తి ఇంటి దగ్గరికి చేరిపోయారు. ఏడుపులు, ఓదార్పులు, నిట్టూర్పులు, పరామర్శలూ మొదలయ్యాయి.


"పాపం! తను చేసిన పని ఇంత పీకల మీదకి తెస్తుందనుకోలేదు! అనుకున్నాడొకతను.

"అయినా అన్నగారు కాస్త డబ్బు దస్కం ఉన్నవాడేగా. ఎలాగో బైటికి తీసుకొచ్చేవాడే. ప్చ్! తొందరపడ్డాడు" అని నిట్టూర్చిందో వృద్ధురాలు.

"ఛ! ఛ! వెధవ వ్యసనం! ప్రాణం మీదకి తెచ్చింది. అయినా అంత మంది ఆడవాళ్లుండగా ఇష్టంలేని ఈ మంగిని రేప్ చెయ్యడం ఎందుకు?" వారకాంతల ఇళ్లచుట్టూ తిరుగుతూండే ఓ నడివయస్కుడనుకున్నాడు.

ఇలా ఎవరికి తోచింది వాళ్లు గుసగుసలాడుకుంటున్నారు.

పోలీసులొచ్చారు. పోస్టుమార్టం పూర్తయింది.



ఓ గూడెపు స్త్రీని బలాత్కరించి, ఆడ బైట పడి పీకలమీదికొచ్చేసరికి ఆ అవమానాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు అని నిర్ధారించారు. శీలం కోల్పోయిన భార్యని పెద్ద మనసుతో ఏలుకున్నాడు రంగడు. ఓ ఆడ బడుగుని ఇంత అన్యాయం జరిగినందుకు ప్రభుత్వం అమెని ఎన్నో రకాలుగా ఆదుకుంది.

పది హేను రోజుల తర్వాత ఓ పల్లని సాయంత్రం రంగడు, మంగి పట్నం సినిమా కని కులాసాగా బయల్దేరారు.

"అదిగో అక్కడే ఆ పొంతులు నన్ను 'రేపు' చేసింది" కిసుక్కున నవ్వింది మంగి. ఓ పొదకేసి చూపిస్తూ.

"ప్చ్! పాపం! ఆ పొంతులు ఇంత నిసే స్తాడనుకోలేద" భారంగా అన్నాడు రంగడు.

"నేను మాత్రం అనుకున్నానేటి? ఏదో మెత్తనివాడు, పెర్రినివాడూ కదా అని అలాన్ని ఎన్నుకున్నాను. పుటుక్కున సచ్చాడు. పోన్లేస్తూ' అయనకి మూకలు సెల్ల అయిన పోయాడు. మనకి మాత్రం బోల్డంతలాబం! ఎంతైనా గవర్నమెంటోళ్లు మా మంచోళ్లు" ఓ సర్టిఫికెట్ పడేసింది మంగి.

"నిజమే. కాని ఆ అవిడియా సెప్పిందెవరూ? నేను. పెసిడెంటుగారు ఆటయనికి అటుకేసే వస్తారనీ, ఈ పొంతులు పట్నం ఎల్లాడనీ తెలుసుకుని 'ఎంచక్క' నాటకం ఆడి పించాను. అంతేనా... మనూరి డాక్టరమ్మకి అయిదొందలిచ్చి దొంగ సాచ్చికం సెప్పించాను. మరి నన్నూ కూసంత మెచ్చుకో" రవంత గర్వంగా అన్నాడు రంగడు.

మంగి మూతి మూడు వంకర్లు తిప్పింది.

"ఓలబ్బో! మాసేశావ్‌లే! అసలు 'రేపు' సేయించుకున్నోల్లకి గవరమెంటోల్లు పొలాలూ, ఇల్లస్థలాలూ ఇత్తారని తెల్సుకుని సెప్పింది నేను. దారంబడ పోతున్న సెట్టంత మొగోణ్ని పొదలోకి లాక్కెల్లి అతగాడు బలతకారం సేసి నట్టు యాకిటింగ్ సెయ్యడమంటే మాట్లనుకుంటన్నావా! ఇదిగో సూడు? నా గాజులు పగలగొట్టుకుని ఆ ముక్కల్తో మొగానికి సేసుకున్న గాయాలు ఇంకా మాన్నేదు. నువ్వేమో నిజంగానే సెడిపోయిన నన్నుద్ధరిస్తన్నట్టు పోజు డతన్నావ్" అంది అదోలా నవ్వి.

రంగడు కూడా నవ్వాడు.

"పోనిద్దూ! జరిగిందంతా మన మంచికే! గవర్నమెంటోళ్లిచ్చిన రెండెకరాల పొలం సాగు సేసుకుంటూ, ఆళ్లిచ్చిన తలంలో ఆళ్లిచ్చిన గుడిసెలెట్టి మంచి పాకేసుకుందారి" అన్నాడు తృప్తిగా.

"అంతేనా. ఈ పొలాన్ని పదెకరాలు సెయ్యాలి" ఊహాలోకంలోకెళ్తూ అందామె.

"సరి! సరి! పద. చిలిమాకి టయం అయిపోతంది" హెచ్చరించాడు రంగడు.

"మావా" ఏదో ఆలోచిస్తూ అంది మంగి.

"ఏటి?"

"నాకు తెలవకడుగుతున్నా,నన్నే ఇంకెవురైనా మల్లీ "రేపు సేస్తే?"

"ఏటి?" త్రుళ్లిపడ్డాడు రంగడు.

"ఛీ! కంగారడమాక. ఉత్తుత్తి రేపే! ఏం లేదు. మల్లీ పొలం, తలం, డబ్బు...

ఆలోచనలో పడ్డాడు రంగడు.

"స రే పద!" పొదని దాటుకుంటూ చకచకా నడుస్తూ అంది మంగి. భర్త అనుసరించాడు.

"డబ్బుకోసం మనిషి ఎన్ని రకాల నాటకాలాడగలడు! ఎన్ని దారుణాలు చెయ్యగలడు?" అన్నట్టు వెలవెలపోయింది పొద.

"తనకళ్లముందే ఎన్ని ఘోరాలు జరుగుతున్నాయి?" అన్నట్టు విస్తుపోయాడు ఆ సర్వాంతర్యామి.

# అరుదైన బుద్ధ విగ్రహం



సారనాథ్‌లోని పురావస్తు శాఖకు చెందిన మ్యూజియంలో బోధించే బుద్ధవిగ్రహం ఉంది. మిగతా విగ్రహాలకు, దీనికి చాలా తేడా ఉంది. ఈ విగ్రహాన్ని చూస్తే మామూలుగా కనిపించినా, ఎడమ పక్కనుంచి ఈ విగ్రహాన్ని చూస్తే, బుద్ధుని పెదాల్లో నవ్వు కనిపించి మనకు ఆశ్చర్యం కలిగిస్తుంది. మరీ ఆశ్చర్యమైన విషయం కుడివక్కనుంచి ఆ పెదాలను చూస్తే నవ్వు కనిపించదు. అద్భుతమైన ప్రశాంతత ఆ ముఖంలో ద్యోతకమౌతుంది.

ఆ రాతి బుద్ధవిగ్రహంలోని, రాతి పెదాల్లో కనిపించే ఈ రెండు భావాలకు రూపకల్పన చేసిన శిల్పి ఎవరో ఇప్పటికీ తెలీదు. కానీ ఆ మారే భావాలకు తన ఉలి ద్వారా రూపు దిద్దిన ఆ శిల్పి పనితనంతో పాటు ఆ పెదవుల మీద పడే వెలుగు నీడల ప్రసరణ కూడా ఒక కారణమని మ్యూజియం అధికారులంటున్నారు. కాగా ఈ బుద్ధవిగ్రహంలో ఈ రెండు సొగసుల్ ఇప్పటికి కనిపించాయి. కానీ కనిపించని సొగసులు ఇంకా ఎన్నున్నాయో!

- కొండపనేని
నరసింహా రావు